గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి

మచ్చ గంగన్న(ఫైల్)

తాంసి, అక్టోబర్ 1 : విధుల్లో ఉండగానే ఓ హెడ్ కానిస్టేబుల్ గుండెపోటుతో కన్ను ముశాడు. తాంసి పోలీసుల వివరాల ప్రకారం..జైనథ్ మండలం లోని బెల్గాం గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ మచ్చ గంగన్న(58) మంగళవారం తాంసి పోలీస్ స్టేషన్‌లో విధులకు హాజరయ్యాడు. క్వార్టర్స్‌లో పెత్ర అమావాస్య పూజ చేసి విధులు నిర్వహించే సమయంలో అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో వెంటనే 108 అంబులెన్స్‌కు పోలీసులు సమాచారం అందించగా ఆ లోపే మరణించినట్లు 108 సిబ్బంది నిర్ధారించారు. అదే పోలీస్ స్టేషన్‌లో తన కుమారుడు చిరంజీవి రైటర్ విధులు నిర్వహిస్తున్నాడు.

గంజాయి పట్టివేత

ఎదులాపురం, అక్టోబర్ 1 : పిట్టల వాడకు చెందిన కే వెంకటి వద్ద 100 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు టూ టౌన్ ఎస్ఐ విష్ణు ప్రకాశ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని బైల్ బజార్ వద్ద కే వెంకటి విక్రయిస్తున్న వంద గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

వివాహిత ఆత్మహత్య

ఉట్నూర్ రూరల్, అక్టోబర్ 1: మండలంలోని(హస్నాపూర్) మారుగూడ గ్రామానికి చెందిన కాజల్(25) మనస్తాపంతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. ఎస్ఐ మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం హస్నాపూర్‌కు చెందిన కాజల్‌కు 5 ఏళ్ల క్రితం మహారాష్ట్రకు చెందిన యువకుడితో వివాహమైంది. ఏడాది వయస్సుగల కూతురు ఉన్నది. గొడవలు జరగడంతో ఏడాదిగా భార్యాభర్తలు వేరుగా ఉంటున్నారు. ఈ క్రమంలో కాజల్ మనస్తాపంతో ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నదని పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

జ్వరంతో విద్యార్థి మృతి

ఉట్నూర్ రూరల్, అక్టోబర్ 1: మండలంలోని హస్నాపూర్‌కు చెందిన గైక్వాడ్ విరాట్(12) జ్వరంతో బాధపడుతూ మృతి చెందాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బాలాజీ, పద్మినీబాయి కుమారుడు విరాట్ కొన్ని రోజుల క్రితం జ్వరం రాగా దవాఖానలో చికిత్స అందించారు. తగ్గకపోవడంతో రిమ్స్ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని పేర్కొన్నారు. పదేళ్ల క్రితం పెద్ద కొడుకు, ఇప్పుడు చిన్న కుమారుడు మృతి చెందడం ఆ కుటుంబంలో విషాదం నింపింది.

నమస్తే తెలంగాణ CLASSIFIED

డాక్యుమెంట్స్ పోయినవి

నేను దోరోల్ల శంకర్ తండ్రి ముత్తన్న, ఇ.నెం. 2-28, గ్రా॥ మహాగాన్, మం॥ భైంసా, జి॥ నిర్మల్, తెలంగాణ నా యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ సర్వే నెం.184 ఎ.3.16 గుంటలు మహాగాన్ గ్రామము, భైంసా గలవి మహాగాన్ నుండి భైంసాకు వెళ్ళు చుండగా మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినవి. ఎవరికైన దొరికినవారు ఈ క్రింది నెంబర్ కి తెలియజేయగలరు.

సెల్: 9705493828

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, జనగాం: 91827 77679

విశ్వనీ: 91827 77671, 91827 77677

రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపిక

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులతో హెచ్ఎం, పీడీ

తలమడుగు, అక్టోబర్ 1 : జోనల్ స్థాయి రెజ్లింగ్ (కుస్తీ) పోటీలు సోమవారం లక్షెట్టిపేటలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగాయి. ఇందులో సుంకిడి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థినులు ఆర్.అనూష (పదో తరగతి), శిరీష (9వ తరగతి), భవిష్య, శ్రీలత (ఏడో తరగతి) పాల్గొనగా అందులో ముగ్గురు విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని హెచ్ఎం రామేశ్వర్, పీడీ జీ నాందేవ్, పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈనెల 3 నుంచి నారాయపేటలో జరిగే రాష్ట్రస్థాయి రెజ్లింగ్ (కుస్తీ) పోటీల్లో విద్యార్థినులు పాల్గొననున్నట్లు తెలిపారు.

గ్రామ సంఘాలను బలోపేతం చేయాలి

గ్రామ సంఘాల ఆడిట్‌కు పరిశీలిస్తున్న డీపీఎం నరేందర్

జైనథ్, అక్టోబర్ 1 : స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని ఫైనాన్స్ డీపీఎం నరేందర్ సూచించారు. మంగళవారం ఐకేపీ కార్యాలయంలో గ్రామ సంఘాల ఆడిట్‌ను పరిశీలించారు. చిన్న సంఘాలు, గ్రామ సంఘాలు సమావేశాలు పెట్టుకోవాలన్నారు. పొదుపు చేసుకోవాలన్నారు. గతంలో ఇచ్చిన సీఐఎఫ్ రుణాలను సైతం వసూలు చేయాలన్నారు. వీవోఏల పని తీరును పరిశీలించాలన్నారు. స్త్రీనిధి, బ్యాంకు రుణాలను వసూలయ్యేలా చూడాలన్నారు. సమావేశంలో సీబీవో ఆడిటర్లు రాజేందర్, గంగాధర్, శ్రీనివాస్, ఏపీఎం భగవాండ్లు, సీసీలు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయాలి

ఎదులాపురం, అక్టోబర్ 1 : చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం తల్లిదండ్రులతోనే సాధ్యమవుతుందని ఆదిలాబాద్ టూ టౌన్ సీఐ కరుణాకర్‌రావ్ అన్నారు. ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో పేరు సాధించిన మాస్టర్ మైండ్ పాఠశాలకు చెందిన సాయిలోహిత్‌ను పాఠశాలలో సత్కరించారు. సాయిలోహిత్ మేధోశక్తిని సీఐ పరిశీలించి అభినందనలు తెలిపారు. పాఠశాల యాజమాన్యం కూడా స్కూల్ ఫీజులో 50 శాతం భరించడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు విజయ, పాఠశాల డైరెక్టర్ సాయిని రవి, ప్రిన్సిపాల్, ఎంపీ వసీం పాల్గొన్నారు.

సేవా ఫౌండేషన్ సేవలు అభినందనీయం

ఎదులాపురం, అక్టోబర్ 1 : జాతీయ స్వచ్ఛంద సంస్థ రక్తదాన దినోత్సవం సందర్భంగా రిమ్స్ ఆడిటోరియంలో మంగళవారం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ అన్నారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథులుగా డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, అదనపు డీఎంహెచ్‌వోలు డాక్టర్ నరేందర్ రాథోడ్, గజానంద్ హాజరయ్యారు. సేవా ఫౌండేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సేవా ఫౌండేషన్ సభ్యులు, రక్తదాతలు షఫిక్ అహ్మద్ అథర్, సాజిద్ మోమన్, తబ్రెజ్, రిజ్వాన్ ఖాన్, ఇమ్రాన్ ఖాన్, అస్లం, సమీర్, ఇస్మాయిల్, మహ్మద్ సలీం, మహ్మద్, నవీద్, ఖాలీద్, అహ్మద్, కిన్వట్‌కి చెందిన నదీం ఖాన్, మహ్మద్ ఆసిఫ్ బృందం, ఇచ్చోడకి చెందిన ఎక్బాల్ పటేల్, అబ్దుల్లా, షేక్ బషీర్, షేక్ మహబూబ్ పాల్గొన్నారు.

పోటీ ప్రపంచంలో కష్టపడాలి

ఉట్నూర్, అక్టోబర్ 1: ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఉట్నూర్ సీఐ మొగిళి, ఎస్ఐ మనోహర్, కళాశాల డైరెక్టర్ రితేశ్ రాథోడ్ అన్నారు. మంగళవారం స్థానిక తిరుమల ఫంక్షన్‌హాల్‌లో పూలాజీబాబా జూనియర్, డిగ్రీ కళాశాలల కల్చరల్ ఫెస్ట్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అన్నెడ మల్లారెడ్డి, శేషు, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

అదనపు పనులకు పారితోషికం ఇవ్వాలి

నేరడిగొండ, అక్టోబర్ 1 : ఆశ జాబ్ చార్ట్‌లో ఉన్న పనులు కాకుండా అదనపు పనులకు తమకు పారితోషికం ఇవ్వాలని మండల ఆశ కార్యకర్తలు కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీహెచ్‌సీ డాక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. గైడ్‌లెన్స్ ప్రకారం అదనపు పనులకు అదనంగా డబ్బులు చెల్లించాలని బీఆర్‌టీయూ అనుబంధ ఆశ యూనియన్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు అనిత, పుష్ప, భూలక్ష్మి, ఆనంద, ద్రౌపతి, సావత్రి, గీత, రజని, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

తలమడుగు, అక్టోబర్ 1 : మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ ఆర్థికంగా ఎదగాలని తహసీల్దార్ రాజమోహన్ కోరారు. మంగళవారం మండలంలోని పల్సి(బీ) గ్రామంలో ఏర్పాటు చేశారు. తలమడుగు వసుంధర మండల సమాఖ్య ద్వారా పల్సి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా విఠల రుక్మాబాయి మహిళా సంఘాలకు స్టీల్ సామగ్రి దుకాణాల సముదాయాన్ని ప్రారంభించారు. స్టీల్ సామగ్రి ద్వారా ప్లాస్టిక్‌ని అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ ఐకేపీ ఏపీఎం స్వామి వసుంధర, మండల సమాఖ్య అధ్యక్షురాలు పంచాయతీ కార్యదర్శి వినోద్, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'ఆదిలాబాద్ టూ లడక్' బైక్ ర్యాలీ ప్రారంభం

ఎదులాపురం, అక్టోబర్ 1 : దేశంలోని పర్యాటక, చరిత్రాత్మక ప్రదేశాల విశిష్టతను యువత తెలుసుకోవాలని ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్ రెడ్డి అన్నారు. పట్టణానికి చెందిన ఎనిమిది మంది రైడర్లు లడక్ యాత్ర చేపట్టగా మంగళవారం కలెక్టర్ బంగ్లా వద్ద వారికి యాత్రకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రాత్మక ప్రదేశాలను సందర్శించేందకు పట్టణానికి యువకులు 7 వేల కిలో మీటర్ల యాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి పార్థసారథి, ఫెలో, రైడర్లు ఎర్ర విజయ్, అనిల్, భారత్, విజ్ఞాన్, అదిల్, హాది శంకర్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

ఉట్నూర్, అక్టోబర్ 1: అవగాహనతో రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని ఉట్నూర్ డిపో ట్రాఫిక్ సూపరింటెండెంట్ శకుంతల అన్నారు. మంగళవారం స్థానిక బస్టాండ్‌లో ప్రయాణికులకు రోడ్డు నియమాలు, ట్రాఫిక్ తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఉట్నూర్, అక్టోబర్ 1 : గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.గ్రామాలలో మంచినీటి పరిస్థితులు సమస్యలు అడిగితెలుసుకున్నారు. రెండు శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. పెండింగ్ పనులు త్వరగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ, ఇరిగేషన్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బైంసా : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

బోథ్ : వివేకానంద పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

• విద్యాసంస్థల్లో ముందస్తుగా చిన్న బతుకమ్మ సంబురాలు • ఆడి పాడిన విద్యార్థినులు, ఉపాధ్యాయురాళ్లు

తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక అయిన చిన్న బతుకమ్మ వేడుకలను ముందస్తుగా మంగళవారం ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో అన్ని మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల ధరించి, రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పాఠశాలలకు తీసుకువచ్చారు. ఉపాధ్యాయినులు, అధ్యాపకురాళ్లతో విద్యార్థినులు బతుకమ్మ ఆడారు. ఆటా పాటలతో సందడి చేశారు. అనంతరం నీటి కొలనులు, చెరువుల్లో నిమజ్జనం చేశారు.

-నమస్తే నెట్‌వర్క్, అక్టోబర్1

ఆదిలాబాద్‌లో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

ప్రైవేట్ పాఠశాలలో..

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 1 : పట్టణంలోని వాసవి కిడ్స్, ఉన్నత, వరల్డ్ పాఠశాల, రవి, బాష్యం, విజయ, శాంతినికేతన్, విన్నర్స్, అల్ఫోర్స్, ఎస్ఆర్ ప్రైమ్, వశిష్ట ఇంపర్స్ పాఠశాలలోవేడుకలను నిర్వహించారు.

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్,1: నిర్మల్ పట్టణంలోని బచ్‌పన్ సంస్కార్ స్కూల్‌లో మంగళవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అయ్యన్నగారి రచన, వైస్ ప్రిన్సిపాల్ భువనేశ్వరి,ఉపాధ్యాయులు బతుకమ్మ విశిష్టతను వివరించారు.

ఖానాపూర్ టౌన్ : బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

ఇంద్రవెల్లి : ముత్నూర్‌లో బతుకమ్మలతో ఉపాధ్యాయులు

నిర్మల్ చైన్‌గేట్ : బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న విద్యార్థినులు

నిర్మల్ అర్బన్: వాసవి పాఠశాలలో బతుకమ్మ వేడుకల్లో విద్యార్థినులు

దసరా సెలవులు వచ్చినయ్..

సెలవులు రావడంతో వసతి గృహం నుంచి తండ్రితో ఇంటికి వెళ్తున్న విద్యార్థిని

దస్తురాబాద్,అక్టోబర్1 : ప్రభుత్వం నేటి నుంచి (బుధవారం) దసరా సెలవులు ప్రకటించడంతో ఆశ్రమ, కేజీబీవీ విద్యార్థులు ఇంటి బాట పట్టారు. సెలవుల నేపథ్యంలో తమ పిల్లలను తీసుకవెళ్లేందుకు తల్లిదండ్రులు పాఠశాలలకు రావడంతో అక్కడ సందడి వాతావరణం నెలకొన్నది. కాగా తిరిగి 12 రోజుల తరువాత దసరా సెలవులు ముగియనున్నాయి. సెలవులు రావడంతో సంతోషంతో విద్యార్థులు తమ తల్లి దండ్రులతో ఇంటికి బయలుదేరారు.

ప్రయాణికులతో ఆర్టీసీ బస్టాండ్ కిటకిట..

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 1 : నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులతో కిటకిటలాడింది. పాఠశాలలు, కళాశాలలకు దసరా సెలవులు ప్రకటించడంతో వివిద ప్రాంతాలకు వెల్లేందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆర్టీసీ బస్టాండ్‌కు చేరుకోవడంతో రద్దీ ఎక్కువైంది. ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా అధికారులు సర్వీసులు నడుపాలని ప్రయాణికులు కోరారు.

ప్రయాణికులతో రద్దీగా నిర్మల్ బస్టాండ్

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

జైనథ్, అక్టోబర్ 1 : మండలంలోని గిమ్మ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం గాజుల లక్ష్మణ్ తన తాత గాజుల గౌరన్న జ్ఞాపకార్థం 200 మంది విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. గౌరన్నను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలకు టీవీ విరాళం

జైనథ్, అక్టోబర్ 1 :ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు నూతుల రవీందర్ అన్నారు. మంగళవారం మండలంలోని దీపాయిగూడ ప్రాథమిక పాఠశాలకు విద్యార్థుల బోధన సౌకర్యం నిమిత్తం గడ్డం పోతారెడ్డి టీవీ, ఉపాధ్యాయులకు ఐదు కుర్చీలు అందజేశారు. పాఠశాల తరపున పోతారెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వందన, కృష్ణకుమారి, సంధ్యారాణి, కైలాస్ పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నిల్వ ఉన్న నీటిని పారబోయిస్తున్న అధికారులు

ముథోల్, అక్టోబర్, 1 : ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే రోగాలు దరి చేరవని డీపీవో శ్రీనివాస్ అన్నారు. డ్రై డే కార్యక్రమాన్ని పురస్కరించుకొని మంగళవారం ముథోల్ మండలంలోని చించాల గ్రామంలో పలు కాలనీల్లో ఇళ్ల ముందు నీటి నిల్వలను పరిశీలించి పారబోయించారు. పంచాయతీ కార్యదర్శి అమితకు పలు సూచనలు చేశారు. కిరాణా దుకాణాదారులు లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలన్నారు.

డీఎస్సీలో ప్రతిభ చూపిన వారికి సన్మానం

ఇంద్రవెల్లి : డొలే పురుషోత్తంను సన్మానిస్తున్న దళిత సంఘాల నాయకులు



జైనథ్ : సౌజన్య దంపతులను సన్మానిస్తున్న గ్రామస్తులు

తెలంగాణ ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన డీఎస్సీ-2024 ఫలితాల్లో ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల అభ్యర్థులు సత్తా చాటారు. ఈ ఫలితాల్లో ప్రతిభ చూపిన వారిని నాయకులు, గ్రామస్తులు, మాజీ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో సన్మానించారు.

ఇంద్రవెల్లి, అక్టోబర్1 : మండలంలోని అంబేద్కర్ భవనంలో డీఎస్సీ ఫలితాల్లో ఓపెన్ కేటగిరిలో జిల్లా స్థాయిలో 18వ ర్యాంకు, ఎస్సీ కేటగిరిలో 1 ర్యాంకు సాధించిన మండలకేంద్రంలోని మిలింద్‌నగర్‌కు చెందిన డొలే పురుషోత్తంను దళిత సంఘాల నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ అధ్యక్షుడు సోన్‌కాంబ్లే మనోహర్, మండల కమిటీ ప్రధానకార్యదర్శి వాగ్మారే కామ్‌రాజ్, ఉపాధ్యక్షులు శివాజీ, భీం ఆర్మీ ఖానాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు సందీప్, దళిత సంఘాలు, వివిధ పార్టీల నాయకులున్నారు.

జైనథ్, అక్టోబర్ 1 : మండలంలోని మండగడ గ్రామానికి చెందిన గాజుల సౌజన్య డీఎస్సీ ఫలితాల్లో ఎస్‌జీటీ జిల్లా స్థాయిలో 8వ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా సౌజన్యను మంగళవారం సౌజన్య దంపతులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సైపట్ మహేందర్ రావ్, మామిడి మల్లా రెడ్డి, ప్రభాకర్, విఠల్, శ్రీనివాస్, ఆశన్న పాల్గొన్నారు.

తాంసి, అక్టోబర్ 1 : ఎలాంటి కోచింగ్ లేకుండా ఇంటి వద్ద ప్రిపరేషన్ కొనసాగించి డీఎస్సీ ఫలితాల్లో హిందీ పండిత్ లాంగ్వేజీలో ప్రధాన్ సాయికృష్ణ జిల్లా టాపర్‌గా నిలిచారు. మండలంలోని గిరిగాం గ్రామానికి చెందిన ఆయన తొలి ప్రయత్నంలోనే 63.73 మార్కులు సాధించారు. భార్య ఇద్దరు పిల్లలు ఉన్నప్పటికీ ఉన్నత చదువులు పూర్తి చేసి డీఎస్సీకి సన్నద్ధమయ్యారు. పరీక్ష రాసి టాపర్‌గా నిలవడంతో గ్రామస్తులు అభినందించారు.

భీంపూర్, అక్టోబర్ 1: ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం మారుమూల సరిహద్దు కరంజి(టీ) గ్రామానికి చెందిన పేద కుటుంబానికి చెందిన వాయిద్య కళాకారుడు నల్ల హన్మాండ్లు , రుకుంబాయి దంపతుల కుమారుడు నల్ల దత్తుకుమార్ డీఎస్సీ ఫలితాల్లో ఎస్ఏ (సోషల్)లో జిల్లా స్థాయిలో 4 వ ర్యాంకు సాధించాడు. దత్తు భార్య కృష్ణవేణి గతేడాది ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపికైంది. భార్యాభర్తలిద్దరికీ ఉద్యోగాలు రానుండడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తంజేశారు.

తాంసి, అక్టోబర్ 1 : మండలంలోని కప్పర్ల గ్రామానికి చెందిన కడదారపు గంగాసాగర్ డీఈడీ పూర్తి చేశాడు. ఎలాంటి కోచింగ్ లేకుండా స్థానికంగా ఉన్న గ్రంథాలయంలో చదువుకొని డీఎస్సీ పరీక్ష రాసి సోమవారం వెలువడిన ఫలితాల్లో ఉత్తమ ర్యాంకును సాధించాడు. గంగాసాగర్ తండ్రి ఊశన్న గ్రామ పంచాయతీ పారిశుద్య కార్మికుడిగా పని చేస్తున్నాడు.

జైనథ్, అక్టోబర్ 1 : మండలంలోని కరంజి గ్రామానికి బాస రూపకు ఇటీవల డీఎస్సీ ఫలితాల్లో ఎస్‌జీటీ, ఎస్ఏ విభాగాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించింది. కోచింగ్ లేకుండా కేవలం గ్రంథాలయంలోనే చదువుకుంటూ భర్త జైపాల్ ప్రోత్సాహంతోనే పరీక్షలు రాసినట్లు తెలిపింది. రూపను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.

సబ్‌స్టేషన్‌ను సందర్శించిన ట్రిపుల్ ఐటీ విద్యార్థులు

సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న విద్యార్థులు

బాసర, అక్టోబర్ 1 : బాసర ట్రిపుల్ఐటీలో ఇంజినీరింగ్ విభాగం మూడవ సంవత్సరం విద్యార్థులు మంగళవారం క్యాంపస్‌లోని సబ్‌స్టేషన్‌ను క్షేత్ర సందర్శించినట్లు అధికారులు తెలిపారు. వీసీ వెంకటరమణ ఆదేశాల మేరకు క్షేత్ర సందర్శన నిర్వహించినట్లు తెలిపారు. హెచ్‌వోడీ భావుసింగ్, లక్ష్మణ్ మాట్లాడుతూ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ వ్యవస్థ పనితీరు, కార్యకలాపాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.

జోనల్ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక

నీరజ్

ఖానాపూర్ టౌన్, అక్టోబర్ 1: స్కూల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్-14 క్రికెట్ పోటీల్లో ఖానాపూర్ పట్టణానికి చెందిన గౌరికర్ నీరజ్ ఉత్తమ ప్రతిభ కనబర్చాడు. దీంతో బుధవారం నుంచి నిర్వహించే జోనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా నీరజ్‌ను పలువురు అభినందించారు.

ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలి

బన్సపల్లిలో స్టీల్‌బ్యాంక్‌ను ప్రారంభిస్తున్న అధికారులు

దిలావర్‌పూర్ అక్టోబర్ 1 : గ్రామాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని ఎంపీడీవో అరుణారాణి అన్నారు. మంగళవారం మండలంలోని బన్సపల్లి, సాంగ్వీ గ్రామాల్లో పంచాయతీ రాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు గాంధీజయంతిని పురస్కరించుకొని పలు గ్రామాల్లో స్టీల్ బ్యాంక్‌లను ప్రారంభించారు. స్టీల్ బ్యాంక్‌ను గ్రామస్తులు వినియోగించుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ ప్లేట్స్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీవో గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోండి

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్, 1: రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యాసంవత్సరం ఎస్సీ విద్యార్థుల పోస్ట్ మెట్రిక్ ఉపకారవేతనాల దరఖాస్తులు, మంజూరులో నూతన గైడ్‌లైన్స్ ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వీ.రాజేశ్వర్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడు ప్రక్రియల ప్రకారం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ పాస్ వెబ్‌సైట్‌లో వివరాలుంటాయని తెలిపారు. మరిన్ని వివరాలకు ఉప సంచాలకులు నిర్మల్‌లోని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

బాసర సరస్వతీ ఆలయంలో అవినీతిపై విచారణ చేపట్టాలి

• విజిలెన్స్ కమిషన్‌కు వినతి

వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

బాసర, అక్టోబర్ 1 : బాసర సరస్వతీ అమ్మవారి ఆలయంలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలని కోరుతూ మంగళవారం బాసర మాజీ సర్పంచ్ రమేశ్, నాయకులు రమేశ్ హైదరాబాద్‌లోని విజిలెన్స్ కార్యాలయంలో విజిలెన్స్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఆలయంలో జరిగిన అవినీతి ఆరోపణలు, ఈవో, ఏఈవోలపై ఉన్న ఆరోపణలను వినతిపత్రంలో వివరించామని, వెంటనే విచారణ జరపాలని కోరినట్లుగా తెలిపారు.

వీడీసీ కార్యవర్గం ఏన్నిక

పెంబి, అక్టోబర్ 1: ఇటిక్యాల గ్రామాభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మద్దేల మహేందర్, ఉపాధ్యక్షుడిగా సుంచు నర్సయ్య, ప్రధానకార్యదర్శిగా సమీర్‌బేగ్, కోశాధికారిగా పటేల్ గణేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో